ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

వీరే ఆ టెర్రరిస్టులు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 116 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 24 ఏప్రిల్ 2025



# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

**హైదరాబాద్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో వివరాలు 2లో

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

● ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది ● 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



**హైదరాబాద్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నా రు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు వివరాలు 2లో




# కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**హైదరాబాద్,23(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మార్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లోగోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు వివరాలు 2లో

# ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి



**శ్రీనగర్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే వివరాలు 2లో



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను, డిప్యూటి సిఎం డీకే శివ కుమార్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. సింధార్ రాజపుత్ పేరుతో బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు విధానసౌద స్టేషన్ పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇద్దరు నాయకులను చంపి, వారి మృతదేహాలను రిఫ్రిజిరేటర్, ట్రాలీ బ్యాగ్‌లో నింపుతామని మెయిల్ లో హెచ్చరించారు. ఈమెయిల్ ప్రకారం.. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించలేదని రాజ్‌పుత్ పేర్కొన్నాడు. ప్రభాకర్ వెంటనే డబ్బును తిరిగి ఇవ్వాలని, అలా చేయకపోతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చంపేస్తామని వార్నింగ్ ఇచ్చాడు. దీంతో బెదిరింపు ఇమెయిల్ పై ఉన్నత స్థాయి పోలీసు బృందం దర్యాప్తును ప్రారంభించింది.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**వరంగల్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధిం చాలనే నినాదంతో పురుడు వివరాలు 2లో



# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

**హైదరాబాద్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్‌అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా వివరాలు 2లో

# అందరి ఆమోదంతోనే భూ భారతి

- భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**సూర్యాపేట,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థం కోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వివరాలు 2లో

## కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

– సిబ్బంది యూనిఫాం, వాహనాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు సిబ్బంది హైడ్రా అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కొత్త లోగోను అప్‌డేట్ చేసింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు– వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు– చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు– వేసేందుకు ఏర్పాట్లు– చేశారు. ఈ నెల 25న జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ– చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు– చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు– చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు–దిట్టమైన ఏర్పాట్లు– చేశారు. ఈరోజు జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## అఘోరీకి లింగ నిర్ధారణ పరీక్షలు

### - న్యాయమూర్తి ఆదేశాలు

**సంగారెడ్డి,23(పీసీడబ్ల్యూ న్యూస్):** చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్థారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. మరో వైపు, సంగారెడ్డి జైలుకు తరలిస్తున్న సమయంలో అఘోరీ అరుపులతో హడావుడి చేశాడు. తన భార్య వర్షిణిని తనతోనే ఉంచాలంటూ పట్టుబట్టాడు.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు– వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

## ఎసిబికి చిక్కిన ఇద్దరు అధికారులు

**పెద్దపల్లి,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):**అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగళాలు చిక్కాయి. పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటూ ఇద్దరు అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎస్‌ఆర్‌ఎస్పీ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్.. ఓ ఉద్యోగి సెలవు విషయంలో లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో సదరు ఉద్యోగి ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో పక్కా ప్లాన్ ప్రకారం.. సదరు ఉద్యోగి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఇద్దరు అధికారులను పట్టు–కున్నారు. వారిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

### - ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):**జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు–ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు–న్నాము అని ఒవైసీ అన్నారు.

## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

## ఉగ్రమూకలు సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లోఇద్దరువిదేశీయులుఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటి పేజీ తరువాయి)

పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు– చేశామని చెప్పారు. 30–40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు–, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ–ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## అందరి ఆమోదంతోనే భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు– చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు–దన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు–వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రోసిడింగ్స్ అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు– , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

**హైదరాబాద్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.



## వీరే ఆ టెర్రరిస్టులు



**కశ్మీర్,ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** కశ్మీర్ ఫహల్గామ్‌లో ఇటీవల నరమేధం సాగించినట్లు అనుమానిస్తున్న ఉగ్రవాదులు ముగ్గురి ఊహాచిత్రాలను (స్కెచ్) జమ్మూ కశ్మీర్ పోలీసులు బుధవారం విడుదల చేశారు. వీరికి సంబంధించిన వివరాలు , ఆచూకి ఉంటే తమకు తెలియచేయాలని ప్రకటన వెలువరించారు. మంగళవారం ముష్కరులు జరిపిన అతి సమీపపు కాల్పుల్లో 26 మంది మృతి చెందారు. వీరిలో ఎక్కువగా పర్యాటకులే ఉన్నారు. రెండు మూడు రకాల స్కెచ్‌లను , ఘటనాస్థలిలోని ప్రత్యక్ష సాక్షుల కథనాల మేరకు ఇప్పుడు విడుదల చేశారు. ఉగ్రవాదుల మూకను పట్టుకోవడానికి పోలీసు బలగాల దర్యాప్తు ముమ్మరం అయింది. ఉగ్రవాదులు ముగ్గురూ యువకులే. వీరిలో నూనుగు మీసాలు, చిన్నపాటి గడ్డంతో ఉన్నవాడు కూడా ఒక్కడున్నాడు. ఈ ఉగ్రవాద అనుమానితుల పేర్లు అసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబూ తల్హా అని , వీరికి మూసా, యూనస్, అసిఫ్ అనే మారు పేర్లు కూడా ఉన్నాయని అధికారులు తెలిపారు.కశ్మీర్‌లో ఇంతకు ముందు జరిగిన పలు ఉగ్రవాద దాడుల వెనుక వీరు ఉన్నట్లు, ఇప్పుడు జరిపింది వీరి చర్యలలో పరాకాష్ట వంటిదని వివరించారు. పాకిస్థాన్ కేంద్రీకృత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా కొత్తగా పుట్టుకొచ్చిన ది రెసిస్టెంట్స్ ఫోర్స్ ( ఆర్‌ఎఫ్)కు చెందిన వారుగా వీరిని అనుమానిస్తున్నారు. ఫహల్గామ్‌లోని బైసారన్ పర్యాటక పచ్చికమైదానాలలో వీరు రక్తపాతం సృష్టించి వెళ్లారు. నిషేధిత లష్కరే తోయిబా ఆగకుండా జరుపుతున్న ఉగ్రవాద దాడుల జాబితాలో ఇప్పుడు ఈ ఘటన కూడా చేరింది. స్కెచ్‌లను కేంద్రీయ భద్రతా బలగాలు , నిఘా సంస్థలు కూడా ధృవీకరించాయి. ఈ ముగ్గురిలో ఒక్కడు హతుడైనట్లు ప్రకటించారు. మిగతా ఇద్దరిని పట్టుకుంటే దాడి వివరాలు, పాకిస్థాన్ లోగుట్టు తెలిసేందుకు వీలుంటుంది. ఫహల్గామ్ ఇతర ప్రాంతాలలో భద్రతా బలగాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతంలోనే మరి కొందరు ఉగ్రవాదులు పొంచి ఉన్నట్లు, మరిన్ని దాడులను చేసేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడైంది.ఇప్పుడు లభ్యమైన స్కెచ్‌లు గత ఏడాది చివరిలో హతుడైన లష్కరే ఉగ్రవాది జునాయిడ్ అహ్మద్ భట్ సెల్‌ఫోన్‌లో కన్పించిన ఫోటో ఆధారంగా ఈ స్కెచ్ రూపొందించారు. డిసెంబర్ నుంచి కూడా ఉగ్రవాదులు జట్లు జట్లుగా ఈ ప్రాంతంలోనే సంచరిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. ఇప్పుడు వేసవిలో పర్యాటకులు ఎక్కువగా ఉన్న సమయం చూసుకుని , ఈ ప్రాంతంలో దాడికి దిగినట్లు వెల్లడవుతోంది. చుట్టుపక్కల ఉండే అత్యంత దుర్భేధ్యమైన ఫహల్గామ్ కొండలలోనే ఆరుగురు వరకూ ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించారు. వీరిని వెలుపలికి రప్పించేందుకు బలగాలు రంగంలోకి దిగాయి.

# పేద ప్రజల సొంత ఇంటి కళను సాకారం చేసేది.. కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లకు పునాదులు
- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**హనుమకొండ, ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాకారం అవుతోందని అన్నారు. బుధవారం లింగాల ఘనపూర్ మండలంలో కొత్తపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా కొత్తపల్లి గ్రామం మాడల్ విలేజ్ గా మారాబోతుందని తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ప్రత్యేక ప్రేమతో కొత్తపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఒక్క కొత్తపల్లి గ్రామంలోనే 45 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. కొత్తపల్లి గ్రామానికి రూ. 45 లక్షలతో గతంలోనే సిసి రోడ్లు మంజూరు చేసినట్లు, ఇంకా అవసరమైన రోడ్లకు త్వరలోనే మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి 10లక్షలు మంజూరు ఇస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ, తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం

- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే నాగరాజు
- ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్




**హనుమకొండ, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. బుధవారంవరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డ చేలుమాల పుష్ప – నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సన్న బియ్యంతో కడుపునిండా భోజనం పెట్టిన ఆడబిడ్డ చేలుమాల పుష్ప – నర్సయ్య దంపతులకు బట్టలు పెట్టి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు.ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగిన వన్ నేషన్ ,వన్ ఎలక్షన్ సదస్సులో పాల్గొన్న న్యాయవాది నక్కా ప్రమోద్..






**కరీంనగర్,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):**ఒకే దేశం – ఒకే ఎన్నిక విధానంపై.,ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో మేధావులు, న్యాయవాదులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులతో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ నుంచి ఎంపిక చేసిన పదిమందిలో కరీంనగర్ జిల్లా నుంచి పాల్గొన్న న్యాయవాది నక్కా ప్రమోద్ పాల్గొన్నారు. అనంతరం గ్రామీణ స్థాయిలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు మన్సుక్ మాండవియా, ధర్మేంద్ర ప్రధాన్, శివరాజ్ సింగ్ సునీల్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడుల్లో పర్యాటకుల మృతి పట్ల సంతాపం, దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించిన ఎంపీ డా.కడియం కావ్య
- పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య
- కేంద్రం మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలి



**హనుమకొండ, ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):**జమ్ము కాశ్మీర్ పహేల్గావ్ లో ఉగ్రవాదుల దాడిలో పలువురు పర్యాటకుల మృతి పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,సంతాపం ప్రకటించారు. పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని ఎంపీ డా.కడియం కావ్య విచారం వ్యక్తం చేశారు. తీవ్రవాదుల చర్యను ఎంపీ ఖండించారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కేంద్రాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దుర్ఘటనలో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తిని కల్పించాలనీ, గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఒక ప్రకటనలో అన్నారు.

# రైతుల భూ సమస్యలు పరిష్కరించే చట్టం భూ భారతి

- ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం
- రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం భూ భారతి





**హనుమకొండ, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇప్పటివరకు వచ్చిన అన్ని భూ చట్టాల కంటే భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టం మెరుగైన చట్టం అని, రైతుల భూ సమస్యల పరిష్కారానికి ఇది ఎంతో దోహ పడుతుందని మాజి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. కాస్రా పహాణి, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా 18లక్షల ఎకరాలకు సంబందించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. రైతులు ఈ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డివో, తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడిలో అమరులైన యాత్రికులకు బిజెపి నివాళి ..



**బయ్యారం, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యు న్యూస్):** ఈనెల 22న కాశ్మీర్లోని పహాల్గాం లో యాత్రికులపై ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ బయ్యారం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి యుతరాలి నిర్వహించి అమరులైన యాత్రికులకు ఘనంగా నివాళి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రదాడి చేయటం పిరికి పంద చర్యని వారికి బదులు ఇచ్చేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరు భయపడకూడదని అమరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ మాజి అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దొంగ చాటుగా ఉగ్రదాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని వారికి తగిన విధంగా గుణపాఠం చెప్పే విధంగా చర్యలు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,విగ్నేష్, గాంధీ, చంద్రయ్య, క్రాంతి,శ్రీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):**రఘునాథపల్లి మండలం రాంచంద్రాగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ మండల్వశ్వర స్వామి ఆలయాల భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**హనుమకొండ, ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తో సహా పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల బృందం మల్లు రవి నాయకత్వంలో గాంధీభవన్ లో సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ తో పాటు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కూడా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి ని కలసిన వారిలో ఉన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**కమలాపూర్:ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):**మండలంలోని శనిగరం గ్రామంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో బుధవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులకు వార్షిక ఫలితాల ప్రోగ్రెస్ ఫైనల్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఐలా భాస్కర్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచానికి అనుగుణంగా మా పాఠశాల బోధన , విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా కరికులం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉండాలన్నారు. డైరెక్టర్ సుమలత, ఉపాధ్యాయులు మడికొండ కమలాకర్, కిరణ్, స్వప్న, కళ్యాణి ,సురేఖ ,రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో ఉగ్రవాద ఘటన దారుణం

**హనుమకొండ, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు టూరిస్టులపై కిరాతకంగా అమానవీయంగా కాల్పులు జరపడం దారుణమైన సంఘటన అని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం ఎల్కతుర్తి కి వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని టూరిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. సుమారు 25 మందికి పైగా టూరిస్టులను తీవ్రవాదులు కాల్చి చంపడం దారుణమని అన్నారు. ఆయన తో పాటు బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.





# ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు...

**- రాజన్నకు కోడే ముక్కు...- ప్రత్యేక పూజలు**

**- ఆలయం ముందు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**వేములవాడ,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను వేములవాడలో బుధవారం పట్టణ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి చల్మెడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నామన్నారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# "పహాల్గం ఉగ్రదాడి తీవ్రంగా ఖండించదగినది"

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రు నాయక్**



**డోర్నకల్, 23(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రు నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, దేశంలో శాంతిని భంగపెట్టే చర్యలను ఎవ్వరూ సహించరాదని ఆయన స్పష్టం చేశారు. "విదేశీయులు సహా పర్యాటకులపై జరిగిన ఈ దాడి మన దేశ విలువలకు,మన సంస్కృతికి నిదర్శనం కాదు. దీనికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించి,తక్షణమే కఠిన శిక్ష విధించాలి" అని డా. రామచంద్రు నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి అర్పిస్తూ,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు మరల జరగకుండా కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా యాదగిరి

**హనుమకొండ, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్ నందు నూతనంగా నియమితులైన వరంగల్ జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శిగా నియమితులైన నాంపల్లి యాదగిరికి నాయకుల సమక్షంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు నియమాక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు నియమితులైన నాంపల్లి యాదగిరి కి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి మీకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తూ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాశ్మీర్ హత్యాకాండకు ఖండన..

**• సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)**

**ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**



**గోదావరిఖని,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్' నిన్న పహెల్గామ్లో జరిపిన భయంకరమైన ఉగ్రవాద దాడిని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్–లెనినిస్ట్) మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. ఈ దాడిలో ఇద్దరు విదేశీయులు, ఇద్దరు స్థానికులు సహా కనీసం 26 మంది మరణించారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉంది. భారత కమ్యూనిస్టు పార్టీ (ఎం.ఎల్) మాస్ లైన్ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది మరియు గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నది. ఈ భయంకరమైన ఉగ్రవాద దాడి కాశ్మీర్ మొత్తం పరిస్థితిని పూర్తిగా స్థిరీకరించాలన్న మోడీ ప్రభుత్వ వాదనలోని ఖాళీని స్పష్టంగా బయటపెడుతుంది. ఆర్టికల్ 370 రద్దు చేసి, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం రాజకీయ సమస్యకు సరైన సమాధానం కాదని ఈ సంఘటన మరోసారి రుజువు చేస్తుంది. ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని అర్థవంతమైన రాజకీయ ప్రక్రియ మాత్రమే ప్రాథమిక అవసరం. మతతత్వ శక్తులు, ముఖ్యంగా హిందూత్వ శక్తులు మత తత్వ ధ్రువణత కోసం చేసే ప్రతి ప్రయత్నాన్ని ప్రతిఘటించాలని మేము భారత ప్రజలకు, ప్రధానంగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. కాశ్మీర్ ప్రజలు ఇప్పటికే ఈ ఉగ్రవాద దాడిని బహిరంగంగా ఖండిస్తున్నారు.

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్రమూకల దాడిపై భగ్గు మన్న బీజేవైఎం....

**• ఉగ్రమూకల దిష్టిబొమ్మ దహనం.. • మతం అడిగి మారణకాండ సృష్టించిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం...**

**• బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్...**



**కరీంనగర్,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో వహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సాయి,సంపత్,అనిల్,అజయ్,పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్,నాగసముద్ర ప్రవీణ్,శశికుమార్,జిల్లా కార్యదర్శిలు విజయ్,కుమార్,ఈసంపల్లి మహేశ్,జిల్లా అధికార ప్రతినిధిలు రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సమరసింహారెడ్డి,శివారెడ్డి, సంపత్,జోన్ అధ్యక్షులు పొన్నాల రామ్, వంశీకృష్ణ,సతీష్, వినయ్, కరుణాకర్, ప్రవీణ్,రాజ్,అజయ్, చందు,వినయ్,వెంకటేష్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రాంగణంలో ప్రమాదలు జరిగితే డిపో మేనేజర్‌దే బాధ్యత..

**• ప్రణాళిక లేకుండా నిర్మిస్తున్న మిల్క్ పార్లర్..**

**• ఆర్టీసీ బస్సుకు వినతి పత్రం ఇచ్చిన సీనియర్ సిటిజన్**



**పరకాల, ఏప్రిల్ 23(పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎంట్రన్స్ లో ప్రణాళికలు లేకుండా ఆర్టీసీ తమ సొంత నిర్ణయాలతో మిల్క్ పార్లర్ ను నిర్మిస్తుందని ఈ నిర్మాణంతో రాబోయే రోజుల్లో ప్రజలకు తీవ్ర ప్రమాదలు జరిగే అవకాశం ఉందని పరకాల పట్టణ సీనియర్ సిటిజన్ బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా మార్త బిక్షపతి మాట్లాడుతూ.. ఆర్టీసీ సరైన ప్రణాళిక లేకుండా నిర్మిస్తుందని, మిల్క్ పార్లర్ ను బస్టాండ్ లోపల ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే అతడు వినతిపత్రం తీసుకోకుండా తనకిష్టమైనట్టుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పరకాల పట్టణంలో ఎప్పుడైనా ప్రమాదాలు జారితే ఆ ప్రమాదాలకు ప్రస్తుతం ఉన్న డిపో మేనేజర్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నిర్మాణం లో డిపో మేనేజర్ కు ఉన్న శ్రద్ధ ఏమిటో ఆర్టీసీ పై అధికారులు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ పై అధికారులకు ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. డిపో మేనేజర్ వినతిపత్రం తీసుకోకపోవడంతో పరకాల బస్టాండ్ లో ఆర్టీసీ బస్సుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు.

# కె.ఎల్.ఆర్. జన్మదినం సందర్భంగా సరుకులు,బట్టల పంపిణీ

**• జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి మరియు • కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.కాలేషా, షర్మిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం. • 69వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసిన దంపతులు.**







**జవహర్ నగర్,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బడుగు బలహీన వర్గాల, ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు, మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు సామాజిక స్పృహ కలిగిన మహోన్నతమైన వ్యక్తి శ్రీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి 69వ జన్మదినాన్ని టి.కాలేషా, షర్మిల దంపతులు సామాన్య పేద, మధ్య తరగతి ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ ముస్లిం కమిటీ కార్యదర్శి మరియు కాంగ్రెస్( ఐ ) పార్టీ నాయకులు టి.కాలేష, అతని సతీమణి షర్మిల ఆధ్వర్యంలో సామాన్య పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యవసర సరుకులతోపాటు ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు. కేక్ కట్ చేయించి, కె.ఎల్.ఆర్. కు 69 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, కె.ఎల్. ఆర్. ఆయు ఆరోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని హాజరైన మహిళలు, వృద్ధులు దీవించారు. ది:23ు04-2025 బుధవారం రోజున స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సుక్కమ్మ బస్తీలోని తమ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. మృదు స్వభావి, స్నేహశీలి, పీడిత వర్గాల ఆశాజ్యోతి కే.ఎల్.ఆర్. కష్టించే వాడికే తినే హక్కు ఉంటుందనే కె.ఎల్.ఆర్. ఆలోచనకు అభిమానిగా మారానని అందుకే ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆయన పుట్టినరోజును తన కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని, ఈరోజు తమ ఇంటిల్లి పాదికి పండుగ రోజని టీ.కాలేష గుర్తు చేశారు. ఆయన రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేటట్లు ప్రజల ఆదరణ అభిమానం, వారి ఆశిస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నివాసులతోపాటు, పేద మహిళలు, వృద్ధులు, కుటుంబ సభ్యులలో షేక్ ముర్తుజా హైదర్ , షేక్ అజ్మతుల్ హైదర్ , నూరులైన్ ఫాతిమా, బి. సాధన బేగం తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ఇన్స్పైర్ కళాశాల ప్రభంజనం



**• స్థాపించిన తొలి సంవత్సరంలోనే రాష్ట్ర స్థాయి 1వ ర్యాంక్**

**• 468 మార్కులు సాధించిన తీగల శ్రేష్ఠిత గౌడ్**

**• స్టేట్ ర్యాంక్‌తో పాటు అన్ని విభాగాల్లో ఉత్తమ పలితాలు**

**హనమకొండ, ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్ ఫలితాల్లో ఇన్స్పైర్ అకాడమీ ప్రభంజనం మోగించింది. స్థాపించిన తొలి విద్యా సంవత్సరంలోనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి అత్యున్నత మార్కులను సాధించారని కళాశాల డైరెక్టర్ తీగల భరత్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ గొప్ప విజయం అందించిన ఇన్స్పైర్ అకాడమీ ఫ్యాకల్టీ, విద్యార్థిని, విద్యార్థులకు, మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మొదటి సంవత్సరంలోనే అత్యున్నత శిక్షణా విధానాలు, వ్యక్తిగత మార్గదర్శకత్వం, విద్యార్థుల అంకితభావం వలననే అత్యన్నత ఫలితాలు తీసుకురాగలిగామని ఆయన అన్నారు. ఇది ఇన్స్పైర్ అకాడమీకి గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్య సభ్యులు తీగల రాజ్ కుమార్, మమత, సుంకరి శ్రీరామ్ రెడ్డి, హరీశ్ గౌడ్, శివ లు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మొదటి విజయము మా ప్రయాణానికి బలమైన ఆధారమని, భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ ఫలితాలతో ఇన్స్పైర్ కుటుంబం సంచలనం సృష్టిస్తుందాని మేనేజ్మెంట్ సభ్యులు తెలిపారు. **ఫలితాల వివరాలు:** ఇంటర్ MPC (సర్వ సాధారణ మార్కులు: 470): తీగల సాయి శ్రేష్ఠిత 468, మెరుగు అజయ్–466, వారగ్ని –465, నిశిత 464,వంశీ కృష్ణ – 464, శ్రీ చరణ్ – 463, సాయి ప్రియ – 462, సిరి చందన–460, ఇంటర్ BiPC (సర్వ సాధారణ మార్కులు: 440): బర్మా మధుప్రియ – 432, కీర్తి రోసి – 431, ఇంటర్ CEC (సర్వ సాధారణ మార్కులు: 500): నూతన శ్రీ – 459, గుంటి కిరణ్మయి – 455



# మే(1) డే ఉత్సవాలను విజయవంతం చేయండి

- మేడే ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన ఏఐటీయూసీ నాయకులు
- ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్



**పరకాల, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లాలో వాడవాడలో జరిగే మే డే ఉత్సవాలకు కార్మికులు, కర్షకులు, అసాంఘిక కార్మికులు, బజార్ హమాలీలు, మున్సిపాలిటీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, భవన నిర్మాణ కార్మికులు, అన్ని వర్గాల కార్మికులు నేడు మే డే రోజు జరిగే ర్యాలీ, జండా ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక పోరాట దినం (మే డే) సందర్భంగా పురస్కరించుకొని వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పరిశ్రమలలో మిల్లులలో మిషన్లలో 16 12 గంటలు 24 గంటలు కార్మికులు రెక్కలు, ముక్కలు అయ్యేగా పనిచేస్తా.. ఉంటే కార్మికులు, ఏఐటీయూసీ పోరాటం ఫలితంగా ఈరోజు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదానికై మే 1న 1986 నా సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమరవీరుల రక్తంతో యజమాన్యుల తుపాకీ తూటాలకు నెలకొరిగిన రక్తంతో తడిసి ఎగిరిన ఎగిరేసిన జెండాయే కార్మికుల ఎర్రజెండా ఈ మేడే ఏఐటీయూసీ నాటి మేడే నేటి పోరాటాలకు ఉద్యమాలకు సమ్మెలకు స్ఫూర్తి కార్మిక రాజ్యం సోషలిజం కమ్యూనిజం తెచ్చేందుకు అహర్నిశలు పనిచేస్తున్న కార్మిక సోదరి సోదరులకు మేడే విప్లవ శుభాకాంక్షలు ఈ సంవత్సరం మే డే 1 రోజున హనుమకొండ జిల్లాలో వాడవాడల ఎర్రజెండా రెపరెపలాడాలన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కుల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోకిల శంకర్, శ్రీపతి కుమారస్వామి, రేణిగుంట్ల రాజయ్య, బొట్ల భద్రయ్య, కోట యాదగిరి, మోరే రవి, కోయడ భద్రయ్య, శ్రీపతి శ్రీనివాస్, శంకర్, వెంకటేష్, జగన్, బొట్ల రాజు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ బిజెపి నిరసన...

- క్యాండిల్ ర్యాలీ దిష్టిబొమ్మ దహనం...
- ఉగ్రవాద మూర?త్వానికి మతం ప్రామాణికమైంది..
- మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకం..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...







**కరీంనగర్,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహాల్గాం లో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఉగ్రమూకల దిష్టిబొమ్మ ను దహనం చేసి,.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ప్రోగ్రాంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దాడి గడలలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామ నుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోనూ ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని చెప్పారు . ఉగ్ర మూకల దాడి ఇదొక క్రూరమైన, హేయమైన , అమానవీయమైన చర్య అని పేర్కొన్నారు. మతం పేరుతో దాడులకు తెగ బడిన ఉగ్రమూకల చెడ్డ ఉద్దేశాలు ఎప్పటికీ విజయవంతం కాలేవన్నారు. ఉగ్రమూకల రియాక్షన్ కు భారత ప్రభుత్వం సరైన సమాధానం చెప్పే పనిలో ఉందనీ, ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరని, భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమానికి ముందు హుజురాబాద్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడి నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**గంగాధర, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధుర నగర్ చౌరస్తాలో జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం సమీపంలోని బైసరణ్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో పర్యాటకులు మృతిచెందిన దారుణ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ, మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని గంగాధర మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మధురానగర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.



# ప్రపంచ కార్మిక పోరాట దినం 139వ మేడే జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్



**పరకాల, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):**పరిశ్రమలలో మిల్లులలో మిషన్లలో 16 12 గంటలు 24 గంటలు కార్మికులు రెక్కలు ముక్కలు అయ్యేగా పనిచేస్తా ఉంటే కార్మికులు ఏఐటీయూసీ మరి ఫలితంగా ఈరోజు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదానికై మే 1న 1986 నా సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమరవీరుల రక్తంతో యజమాన్యుల తుపాకీ తూటాలకు నెలకొరిగిన రక్తంతో తడిసి ఎగిరిన ఎగిరేసిన జెండాయే కార్మికుల ఎర్రజెండా ఈ మేడే ఏఐటీయూసీ నాటి మేడే నేటి పోరాటాలకు ఉద్యమాలకు సమ్మెలకు స్ఫూర్తి కార్మిక రాజ్యం సోషలిజం కమ్యూనిజం తెచ్చేందుకు అహర్నిశలు పనిచేస్తున్న కార్మిక సోదరి సోదరులకు మేడే విప్లవ శుభాకాంక్షలు ఈ సంవత్సరం మే డే 1 రోజున హనుమకొండ జిల్లాలో వాడవాడల ఎర్రజెండా రెపరెపలాడాలని ఈరోజు పరకాల పట్టణంలో లంక దాసరి అశోక్ జిల్లా పరకాల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈరోజు వాల్పోస్టర్ విడుదల చేయడం జరిగింది రేపు మేడే రోజు పెద్ద ఎత్తున మరి ర్యాలీ మరియు జెండా ఆవిష్కరణ ఉంటుంది కావున కార్మికులు కర్షకులు అసంఘిక కార్మికులు బజార్ అమాలీలు మున్సిపాలిటీ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఆశ వర్కర్లు అంగన్వాడీలు మధ్యాహ్నం భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అన్ని రంగాల అసంఘటిత కార్మిక వర్గాలు అందరూ ఈ మేడను జయప్రదం పెద్ద పండగల జరుపుకోవాలని చెప్పేసి ఈ యొక్క ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ తమ హక్కుల కోసం తమకు ఈ కేంద్ర ప్రభుత్వం ఏవైతే నాలుగు కోడ్లుగా తీసుకువచ్చి మరి కార్మికులకు మళ్లీ తుంగలో తొక్కాలని చూస్తున్నా ఈ కేంద్ర ప్రభుత్వానికి ఈనెల వచ్చే నెల మే 20వ తారీఖున మరి దేశ వ్యాప్త సమ్మె పిలుపునివ్వడం జరిగింది ఆరోజు మరి పూర్తిస్థాయిలో కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొంటారని చెప్పి చెప్పడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కోకిల శంకర్ శ్రీపతి కుమారస్వామి రేణిగుంట్ల రాజయ్య బొట్ల భద్రయ్య కోట యాదగిరి మోరే రవి కోయడ భద్రయ్య శ్రీపతి శ్రీనివాస్ ఓ శంకర్ రేణిగుంట్ల వెంకటేష్ ఎం జగన్ బొట్ల రాజు జే పాపయ్య ఈరోజు ఈరోజు పరకాల వ్యవసాయ మార్కెట్ లో ఏఐటియుసి మే డే పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది

# దళారులను నమ్మి రైతు సోదరులు మోసపోవద్దు...

- తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలి
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం



**జమ్మికుంట,ఏప్రిల్23 (పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు ఆరు కాలం పండించిన పంటలను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రంలో మంచిగా ఆరబెట్టి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల వ్యవధిలోనే రైతు సోదరులు పడుతున్న ఇబందిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన మరుసటి రోజు నుండి కొత్త లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు సన్నపు వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఉచిత విద్యుత్తు పాటు ఏకకాలంలో ఎరువులు సబ్సిడీ పరదాలు అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు సోదరులకు ఏమన్నా ఇబ్బందులు బార్ధాను మరియు లారీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథకం ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ సి సి మ్యాకమల్ల రాజమౌళి కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంగ అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి తొర్నె సంతోష్ మర్రి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి మడిపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు తంగేళ్ల పరుశురాములు సీఏలు బొనగాని ప్రియాంక పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్ల దగ్గర కరెంటు వైర్ దొంగతనం



**గంగాధర, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం తాడిజెర్రి గ్రామంలో ఈరోజు ఉదయం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రైతులు బోరు బావులకి ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ మోటార్లుకి సంబంధించిన సుమారు 300 మీటర్ల కరెంట్ వైర్లను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని కట్ చేసి దొంగలించడం జరిగిందని వాటి విలువ సుమారు 45,000 రూపాయలు ఉంటుందని రైతులు పాశం రవీందర్ మరియు మరో ఐదు మంది రైతులు ఈరోజు సాయంత్రం పోలీసుస్టేషన్కి వచ్చి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర SI బీ వంశీ క్రిష్ణ గారు తెలిపారు.

# పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించిన ఆల్ టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ ఆల్ టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తాలో జమ్మూ కాశ్మీర్లోనీ పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మరణించిన 28 మందికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నాము.అధ్యక్షులు తిప్పర్తి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు ఎస్డి. అప్రోజ్, ఎద్దు రవి, ప్రధాన కార్యదర్శి సాత్మారాం, సహాయ కార్యదర్శి గుట్ల గోపి, కోశాధికారి ఆడపూ రమేష్, మరియు కార్యవర్గ సభ్యులు, కార్యవర్గ సభ్యులు కరీంనగర్ పట్టణ సీనియర్ మెకానిక్ లందరూ కూడా పాల్గొన్నారు.

# పహల్గం ఉగ్రదాడిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకుల నిరసన



**రామడుగు, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సంధర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హిందువుల మీద దాడి పరికిపంద చర్య అని తీవ్రంగా ఖండించారు. హిందువుల మీద దాడులు జరుగుతుంటే కనీసం ఏ పార్టీ స్పందించడం లేదని,హిందువుల కోసం మాట్లాడే పార్టీ, హిందువుల పక్షాన కొట్లాడే పార్టీ ఒక బీజేపీ పార్టీయే నని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్,కారుపాకల అంజిబాబు,సీనియర్ నాయకులు కట్ట రవీందర్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్,వంచ మనోజ్,సుదగోని మహేష్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, రాగం కనకయ్య,బొజ్జతిరుపతి,అనుపురం శంకర్ గౌడ్,భూస మధు,చేవెళ్ల అక్షయ్ తదితరులుపాల్గొన్నారు.

# సహేత్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ్ పక్వాడ...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు సవరన్ స్ట్రీట్ సెక్టార్ పరిధిలోని సహేత్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడలో భాగంగా అవగాహనం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజమణి హాజరయ్యారు. పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి వివరించారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మహా ముత్తారంఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని గండిగామారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయానికి దుద్దిల్ల శ్రీధర్ బాబు 50వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి గండి కామారం మాజీ సర్పంచ్ సత్యం గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ నాయకులు రాజు యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



# దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- కాజీపేట రైల్వే సమస్యలపై సుదీర్ఘంగా జీఎంతో చర్చించిన వరంగల్ ఎంపీ
- కాజీపేట బస్టాండ్ విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలి
- అమృత్ భారత్ పథకం కింద వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి
- కాజీపేట క్రూ లింకుల తరలింపు విషయంలో వివరణ కోరిన ఎంపీ
- మరో మూడు రోజుల్లో కాజీపేట రైల్వే యూనియన్ తో జిఎం సమావేశం





**హనుమకొండ, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య భేటీ అయ్యారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలను పూర్తి చేయాలని బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో జీఎంకు వినతి పత్రం అందజేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను ఎట్టి పరిస్థితుల్లో తగ్గకుండా చూడాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎంను కోరారు. కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడ లోని లోకో రన్నింగ్ డిపో బదిలీ చేయడం, ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్ లో కొత్త పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం వంటి విషయాలపై రైల్వే జీఎం ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణ కోరారు. కాజీపేటలో 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని వరంగల్ ఎంపీ కడియం డా. కడియంకావ్య రైల్వే జిఎం కు వివరించారు. ఇప్పుడు కీలకమైన కోచింగ్ క్రూ లింక్‌లను రైల్వే అధికారులు బదిలీ చేయాలని నిర్ణయించుకున్నారని, జూలై 14, 2022న జరిగిన జాయింట్ కమిటీ సమావేశంలో రైల్వే అథారిటీ ఇచ్చిన హామీని ఉల్లంఘించి, కృష్ణా, ఎల్‌టిటి, కోణార్క్ మరియు గౌతమి ఎక్స్‌ప్రెస్ లను కాజీపేట నుండి విజయవాడ డిపోకు తలుస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం నుండి ఈ ఎక్స్ ప్రెస్ లింకులను విజయవాడ నుండి ఆపరేట్ చేస్తున్నట్లు అందుకు సంబంధించిన ఛార్ట్ తయారు చేశారని తెలిపారు. గతంలో ఈ లింకును కాజీపేట డిపో వారే అప్ అండ్ డౌన్ రూట్లో నడిపే వారిని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ నాలుగు క్రూ లింకులను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని రైల్వే జీఎంను ఎంపి కోరారు. అమృత్ భారత్ పథకం కింద వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా కాజీపేట బస్టాండ్ ఏర్పాటుకు త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారులతో కలిసి స్థలం పరిశీలన చేసినట్లు వెల్లడించారు. స్థల నిర్ణయం ప్రకటిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్ణయాలతో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. రైల్వే యూనియన్ తో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ఎంపీ జిఎంను కోరారు.వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారు. వరంగల్ ఎంపీ కోరినట్లు డివిజన్ ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా, కాజీపేట ప్రాముఖ్యతను తగ్గకుండా రైల్వే సమస్యలను పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని ఎంపీ వివరించారు. మూడు రోజుల్లో రైల్వే యూనియన్ తో సమావేశమై వారి సమస్యలు పరిష్కరిస్తామని రైల్వే జీఎం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో పాటు ఎంపీలు రఘురాం రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం..

- రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం భూ భారతి
- భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలి
- రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి





**హనుమకొండ, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ఇది ధరణి కంటే మెరుగైందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్ సంధ్యా రాణి తో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ గారికి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 19 మంది లబ్ధిదారులకు 19లక్షల 2వేల 204 రూపాయల విలువ చెక్కులను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయలు చెక్కులను కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు.వరంగల్ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుపత్రి భాను ప్రసాద్, కుల్ల యాకాంతం, మండల మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుంటలను వదలని మట్టి దొంగలు

- మీడియా ముసుగులో మట్టి అక్రమ రవాణా.
- లక్షలు గడుస్తున్న వారి పై చర్యలు అధికారుల మౌన మేళ!!
- అక్రమ మట్టితోలకాలలో అధికారుల వాటా ఎంత...?
- అక్రమార్కులకు కొంత మంది అధికారుల అండదండలు




**బయ్యారం,ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో గత కొన్ని రోజులుగా మీడియా ముసుగు వేసుకొని జెసిబిల సహాయంతో సొంత ట్రాక్టర్లతో ఇదేచ్ఛగా మట్టి,ఇసుక దందా కొనసాగిస్తున్నారు. అక్రమాలను బయటపెట్టి ప్రభుత్వ ఆదాయానికి సహకరించి ప్రజల అభివృద్ధికి పాటుపడాల్సిన విలేకరులు అక్రమ మట్టి తోవ్వకాల పై ప్రశ్నించే వారిపైనే దాడులకు ఉసిగొలుపుతూ గత కొన్ని రోజులుగా స్థానికులలో భయభ్రాంతులను సృష్టిస్తూ మాకు అడ్డు ఎవరూ లేరు. మమ్ములను ప్రశ్నించే వారు లేరు.అధికారుల అండదండలు మాకు పుష్కళంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల అండతోనే ఈ తతంగం అంత జరుగుతుందా?? అని మండలంలోని ప్రజల లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మండలంలోని బయ్యారం రెవిన్యూ పరిధిలో సోలెం వారి కుంటలో గత కొన్ని రోజులుగా మట్టిని ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తూ గృహం వినియోగదారులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్థలాలకు అక్రమంగా మట్టి విక్రయాలను కొనసాగిస్తూ లక్షల గడుస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలిసి జరుగుతున్న.. వారి మీద చర్యలు తీసుకుంటే మా మీదికి ఏమైనా ఇబ్బంది కలుగుతుందేమో అని భయపడుతున్నారేమోనని ప్రజలు చేర్చించు కుంటున్నారు.కొంత మంది మీడియాను అడ్డుపెట్టుకొని మట్టినీ ఆక్రమంగా తరలిస్తున్న, కొంత మంది అధికారులు వీరికి అండగా ఉంటూ చీకటి ఒప్పందం చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు పలు రకాలుగా చర్చిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి దొంగలను కట్టడి చేసిమట్టి తొలకాలకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని అధికారులను పలువురు స్థానికులు కోరుకుంటున్నారు.దీనిపై మండల తహసీల్దార్ బి.విజయ ను వివరణ కోరగా మండలంలో ఎవరికీ ఎలాంటి మట్టి తొలకాలకు అనుమతులు ఇవ్వలేదని, ఎవరైనా అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే మాకు తెలపాలని తెలిపారు. మట్టి అక్రమార్కులు ఎంతటివరైన మా దృష్టికి తెస్తే వారెవరైనా ఉపేక్షించేది లేదని వారిపై రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బడిబాట కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్ ,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాయికల్ మండలం మైతాపూర్ ప్రాథమిక పాఠశాల ముందస్తు బడిబాట కరపత్రమును జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము ఆవిష్కరించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించి, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి అని అన్నారు.యం ఎస్ బడి డాట్ కం వారు మైతాపూర్ ప్రాథమిక పాఠశాలకు 1000 ప్రతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ రాజేష్ , అనుపమ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , ఉపాధ్యాయులు జ్యోతి, మహేష్, జయంత్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర కాలేయ జబ్బున్న సింగరేణి కార్మికులకు సగం జీతంతో ప్రత్యేక సెలవు

- ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం - గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక


CIRCULAR
All Mines & Departments
Action may please be taken accordingly.
GM (Personnel)IR & PM

**పెద్దపెల్లి,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి భవన్ తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడిన సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు.గుండె జబ్బు,క్షయ,క్యాన్సర్,కుష్టు,పక్షవాతం,మూత్ర కోశ వ్యాధులు,ఎయిడ్స్,మెదడు వ్యాధులుకు ఈ స్పెషల్ లీవ్ ఇస్తున్నారు. కాగా ఇటీవల కోల్ ఇండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు కూడా స్పెషల్ లీవ్ వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చని,వ్యాధి నయమై,విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే,వీడిఏ,ఎస్ డి ఏ లో 50 శాతం) చెల్లించవచ్చని సర్క్యులర్ లో పేర్కొన్నారు.సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం మేరకు జీఎం పర్సనల్ (ఐ.ఆర్ %డ% పియం) ఏప్రిల్ 23న ఈ సర్క్యులర్ ను జారీ చేశారు.

## ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మేము ఐక్యంగా నిలుస్తాము

- కేటిదొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి. కొవ్వొత్తుల నివాళి



**గద్వాల,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ, జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలో కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు. టిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణరెడ్డి. ప్రతిఘటన, ఐక్యత, బిఆర్ఎస్ నాయకులు.పహల్గామ్ అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల నివాళి.కార్యకర్తల సమావేశానికి ముందుగా,బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వరకు గంభీరమైన కొవ్వొత్తుల మార్చ్‌కు నాయకత్వం వహించారు,ఇటీవలి పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.తోటి బిఆర్ఎస్ నాయకులు మరియు మద్దతుదారులతో కలిసి,పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయాలని,ఖండిస్తున్నాము.మేము ప్రతిఘటిస్తున్నాము. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలుస్తాము. అని తెలియజేశారు.గాజుల కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కవాతు సంఘీభావం,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన మరియు న్యాయం కోసం అని పిలుపునిచ్చారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**అలంపూర్, 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సోములమ్మ కు సీఎంఆర్ఎఫ్ ద్వారా 15,000/రూపాయల చెక్కును అందించడం జరిగినది. ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్



**కోరుట్ల,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** న్యాయవాదుల సంక్షేమం కోసమే బార్ కౌన్సిల్ ఉందని కౌన్సిల్ సభ్యులు కాసు గంటి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధ వారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీవోపి అవగాహనా సద స్సులో ప్రసంగించారు.ఆ యన మాట్లాడుతూ ఇప్పుడు మారిన బార్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ప్రతి న్యాయవాది ఐదేళ్లకు ఒకసారి ప్రాక్టీస్ చేస్తున్నట్లు సర్టిఫికెట్ పొందాలన్నారు. కొత్తగా సభ్యత్వం నమోదు చేసుకునే న్యాయవాదులు వెల్ఫేర్ ఫండ్ చెల్లించా లని సూచించారు. కొత్తగా వచ్చే న్యాయ వాదులు డ్రెస్ కోడ్, ప్రవర్తన నిబందనలు పాటించాలని అన్నారు.అనంతరం ఆ యనకి బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సన్మానించారు.ఈ కార్యక్రమం లో బా ర్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మో హన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖ ర్, ప్ర ధాన కార్యదర్శి పసునూరి శ్రీనివా స్,సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్ కల్చరల్ కార్యదర్శి సుమలత, స్పోర్ట్స్ కార్యదర్శి బిగుర్ల శంకర్,ఈసి మెంబర్లు మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజాబిం కర్ వెంకటేష్ మరియు బార్ అసోసియే షన్ సభ్యులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సాంకేతిక శిక్షణ శిబిరం



**మంథని,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థాపించబడిన దేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రం,టీ వర్క్స్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేం దుకు కృషి చేస్తున్న బెటర్ వైట్స్ సంస్థలు సంయుక్తంగా మంథని మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఏప్రిల్ 23 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాంకేతిక శిక్షణ శిబిరాన్ని నిర్వహించాయి.ఈ శిబిరంలో సుమారు 70 నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు నిర్మాణ రంగంలో ఉపయోగించే క్రేన్,జెసిబి వంటి యంత్రాలు,వ్యవసాయ రంగంలో ఉపయోగించే హార్వెస్టర్,డ్రిల్లర్, కల్టివేటర్ వంటి యంత్రాల నిర్మాణ విధానాలు పనితీరును ప్రాక్టికల్గా అనుభవించారు.విద్యార్థులు బెటర్ వైట్స్ అందించిన స్టీమ్ కిట్లను ఉపయోగించి ఈ యంత్రాలను స్వయంగా నిర్మించి వాటి పనితీరును అర్థం చేసుకున్నారు.ఈ శిబిరంలో టీ వర్క్స్ నుండి రాకేష్,ఉదయ్ బెటర్ వైట్స్ నుండి నుండి అనిల్ బృందం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల ఉత్సాహం ఆసక్తి ఈ శిబిరాన్ని మరింత విజయవంతంగా మార్చాయి అని అన్నారు..

## జపాన్ టూర్ లోడా. జిల్లెల చిన్నా రెడ్డి

**వనపర్తి,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జపాన్ టూర్ లో భాగంగా ఒసాకాలో టోసీకి సుజుకి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నా రెడ్డి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు వెటర్నరీ డైరెక్టర్ బోడి మందాడి గోపి, శ్రీధర్ వాసిరెడ్డి, జిల్లెల అనురాగ్ పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా

- చరిత్రలోనే పెద్ద సభ.. రజతోత్సవ సభ..
- రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు
- ఎల్కతుర్తిలో రజితోత్సవ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన కేటీఆర్
- బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హనుమకొండ, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని, ఎవరికి ఏ కష్టం వచ్చినా కెసిఆర్ వైపు, తెలంగాణ భవన్ వైపు చూస్తారని గులాబీ జెండా తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే మాజీ ముఖ్యమంత్రి, గులాబీ అధినేత కెసిఆర్ హాజరయ్యే టిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ నిర్వహించే రజోత్సవ సభ ఆషామాషీ సభ కాదని, చరిత్రలోని అతిపెద్ద సభ అని అభివర్ణించారు. కెసిఆర్ ఎప్పుడు ఉద్యమ సందర్భం వచ్చిన వరంగల్ వైపు చూసేవారని, వరంగల్ నేతల విజ్ఞప్తి మేరకు ఇక్కడే సభ నిర్వహించడం అందరికీ గర్వకారణమని అన్నారు. రజతోత్సవ సభకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. 1200 ఎకరాల్లో సభ ఏర్పాట్లు జరుగుతున్నాయని అలాగే మరో వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. కరీంనగర్ హైదరాబాద్ వరంగల్ వైపు నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎవరికి ఇబ్బంది కలగని రీతిలో సభ వద్దకే వాహనాలు చేరుకుంటాయని తెలిపారు. సభకు వచ్చేవారం కిలోమీటర్ల కొద్ది నడవాల్సిన అవసరం లేదన్నారు. మండు వేసవి అయినందున 10 లక్షల వాటర్ బాటిల్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. 100 ప్రత్యేక వైద్య బృందాలు, 20 అంబులెన్సులు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా ఉంటే సహాయం అందిస్తారని, విద్యుత్ సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున 2 జనరేటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ



ట్రాఫిక్ జామ్ జరగకుండా, సభలో ఇలాంటి ఇబ్బంది ఎదురు కాకుండా 2000 మంది వాలంటీలను నియమిస్తున్నామని తెలిపారు. 12796 గ్రామ పంచాయతీల నుండి, అలాగే అన్ని మునిసిపల్ డివిజన్లో నుండి చలో వరంగల్ అంటూ కార్యకర్తలు కదంతో కాలని ఆయన పిలుపునిచ్చారు. కెసిఆర్ ఇచ్చే సందేశం వినేందుకు ఉత్సాహంగా ప్రజలు ఉన్నారని, ఆయన ఇచ్చే సందేశాన్ని గ్రామ గ్రామానికి చేరవేయాలని అన్నారు. ఇది కాంగ్రెస్ వ్యతిరేక సభ కాదని, తమ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకుంటున్న వార్షికోత్సవమని, ఇది ఉత్కృష్ట సందర్భమని, అధికార యంత్రాంగం ఇప్పటివరకు సహకరించుకుంటూ వస్తుందని, ఇకముందు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట వంటి సుదూర ప్రాంతాల నుండి ఎడ్లబండ్లను కట్టుకొని సభకు రావడం చూస్తుంటే.. ప్రజల్లో రైతాంగన్లో ఎలాంటి ఉత్సాహం ఉందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా సభకు తరలి వచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల ఉద్యమాన్ని నడిపిందని, పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని, ప్రస్తుతం ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషిస్తుందని కేటీఆర్ అన్నారు. ఎన్నో ఉద్యమ సంస్థలు రాష్ట్రంలో దేశంలో పుట్టిన అవి కాలగర్భాన్లో కలిసిపోయాయని, కానీ 25 ఏళ్లు సమర్థవంతంగా కేవలం టిఆర్ఎస్ టిడిపి మాత్రమే ఉన్నాయని తెలిపారు. తెలంగాణ అస్తిత్వాన్ని కెసిఆర్ హిమాలయాలకు తీసుకువెళ్లారని ప్రశంసించారు. తెలంగాణ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ భవన్ వైపు చూస్తారని,





లెగిచర్ల బాధితులైన హైడ్రా బాధితులైన మూసి బాధితులైన హెచ్ సి యు విద్యార్థులైనా ఎవరికైనా గులాబీ జెండా ఉందని ధైర్యం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎక్కడికక్కడ జన సమీకరణ కోసం పెద్ద ఎత్తున కష్టపడుతున్నారని తెలిపారు. పూర్వ వరంగల్ జిల్లా నేతలు బహిరంగ సభ ఏర్పాట్ల కోసం గత 15 రోజులుగా శ్రమిస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వి సతీష్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, తాటిపల్లి రాజయ్య, ధర్మ రెడ్డి, నాగూర్ల వెంకన్న, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తక్కల్లపల్లి రవీందర్రావు, వద్దిరాజు రవిచంద్ర, వాసుదేవ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, రాకేష్ రెడ్డి, స్థానిక నాయకులు తంగెడ మహేందర్, తంగడ నగేష్, శ్రీపతి రవీందర్, చిట్టి గౌడ్, గొల్లె మహేందర్, ఎల్తూరి స్వామి, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించేందుకే భూ భారతి చట్టం

- భూ భారతి చట్టంపై రైతులందరు అవగాహన కలిగి ఉండాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు అన్నారు. బుధవారంపర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ రైతు వేదిక లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. తొలుత రైతు అవగాహన సదస్సుకు విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారిని రైతులు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు



మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ కి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి అని అయినప్పటికీ ఇంకా కొన్ని



సవరణలు చేయాల్సిన అవకాశం ఉందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయలు చెక్కులను కలెక్టర్ గారితో కలిసి పంపిణీ చేశారు.వరంగల్ ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీఓ, డిసివో, పాక్స్ చైర్మన్ మనోజ్ కుమార్, గొర్రె దేవేందర్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్ మండల మహిళ అధ్యక్షురాలు మాసాని సువార్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం ఉగ్రవాద దాడిలో 29 అమాయక భారతీయులు మరణించడం

- ఈ దాడిని సమస్త భారతీయులు తీవ్రంగా ఖండిస్తున్నారు.
- కరీంనగర్ జిల్లా డిసిసి (మై) అధికారిక ప్రతినిధి ముహమ్మద్ అబ్దుల్ జమీల్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్న పహల్గాం కాశ్మీర్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 29 అమాయక భారతీయులు మరణించడం జరిగింది. ఈ దాడిని సమస్త భారతీయులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి పిరికిపంద దాడులను భారతదేశం ఎప్పటికీ అంగీకరించదు, లొంగదు, క్షమించదు, బలహీన పడదు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులు, సంస్థలు మరియు వాళ్లకు అండగా ఉంటున్న పాకిస్తాన్ కుక్కలకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు. వందకు వందశాతం ఈ దాడికి ప్రతీకారం తీసుకుంటాము. ఈ దాడి కేవలం వ్యక్తుల పైనే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థ పైన కూడా దాడి చేస్తూ కశ్మీర్ ప్రజలను ఆర్థికంగా బలహీన పరచాలని కుట్ర యొక్క భాగం.



భారతదేశ బలమైన హిందూ ముస్లిం ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం ఈ కుక్కలు చేస్తున్నారు. కానీ భారతదేశంలో నివసిస్తున్న పౌరులు ఎప్పటికీ తమ సమగ్రత, ఐక్యతను కోల్పోకుండా బలంగా నిలబడతారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ దుస్సహసాన్ని పాల్పడిన ఉగ్రవాద కుక్కలను వెంటాడి పట్టి వాళ్లకు తీవ్ర శిక్షలు విధించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండ గట్టి చర్యలు తీసుకోవాలని భారత దేశ పౌరులు కోరుచున్నారు. అదే సమయంలో ఈ ఉగ్రవాద దాడిలో మరణించిన వ్యక్తుల కుటుంబాల దుఖంలో ఆవేదనలో ప్రతి భారతీయుడు వారికి అండగా ఉంటారనీ కరీంనగర్ జిల్లా డిసిసి (మై) అధికారిక ప్రతినిధి ముహమ్మద్ అబ్దుల్ జమీల్ అన్నారు.

## గులాబీ జాతరకు భారీగా తరలాలి..

**- రజతోత్సవ సభను సక్సెస్ చేయాలి**



**జోగులంబ,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి పల్లెలో పార్టీ జెండా ఎగరాలి.గద్వాల్ బిఆరెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి, మరియు అరగిద్ద, చాగదోన, అంతంపల్లి గ్రామాలలో ఛలో వరంగల్ సభకు భారీగా తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో గట్టు మండల బిఆరెస్ నాయకులు మాజీ సర్పంచ్ గోవిందు,తిమ్మప్ప గౌడ్, ఎస్ రాము నాయుడు, కరెప్ప, రాయపురం వీరేష్,మద్దిలేటి, బాబు, మరియు వివిధ గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్తుకు తల్లిదండ్రుల క్రమశిక్షణే ప్రధానం: డిఇఓ



**గోదావరిఖని:ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండలం ఎల్లంపల్లి గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగ యుపిఎస్ ఎల్కలపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఈవో మాధవి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు అందరూ కూడా విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య ను పొందాలని, ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ల ద్వారా కృత్రిమ మేధ ఉపయోగిస్తూ బోధనను ప్రవేశపెడుతున్నదని, తల్లిదండ్రులు ప్రభుత్వం వేసవికాలంలో ప్రవేశపెడుతున్న సమ్మర్ క్యాంపులను అందరూ విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలని, వేసవిలో ఎండ తీవ్రత నుంచి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లల పెంపకంలో తల్లి పాత్ర ఆవశ్యకతని వివరించారు. పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. పాలకుర్తి మండల విద్యాధికారి విమల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు రాములు, రేణుక, రమేష్, రాజమౌళి, రజిత, పరమేష్, ఎ ఎపిసి చైర్మన్ రఘున, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం హన్సిక ను అభినందించిన ఎమ్మెల్యే



**మహబూబ్నగర్:ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన హెూంగార్డు సత్యం గౌడ్ పుష్పలత కుమార్తె చి.తోకల హన్సిక కూచిపూడి నృత్యం లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించింది. బుధవారం నాడు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని హన్సిక తన తల్లి తో కలిసి క్యాంపు కార్యాలయంలో కలిసి, గిన్నిస్ బుక్ రికార్డు ను మరియు మెడల్ ను ఎమ్మెల్యే కి చూయించారు. ఈ సందర్భంగా కూచిపూడి లో గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు చిన్నారి హన్సిక ను శాలువా కప్పి ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు. చదువులో సైతం మంచిగా రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి ఆయన ఆకాంక్షించారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో చేరిక

**ముత్తారం:ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏట సంపత్ బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగినది.ఏటా సంపత్కు బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ జనగామ రవికుమార్,జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగినది. ఈ నియామకానికి సహకరించిన మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్ కి,జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు కి కృతజ్ఞతలు తెలియజేశారు..పూలే అంబేద్కర్, కాన్సిరాం ఆశయా లను నా వంతుగా నేటి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతనీకి కృషి చేస్తానని తెలిపారు..



# పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం

**● పేద ప్రజల కడుపు నింపే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ● ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ● 50లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం**

**హనుమకొండ, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం కంచనపల్లి గ్రామంలో 50 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అతర్వాత కంచనపల్లి గ్రామంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాకారం అవుతోందని అన్నారు. రఘునాథపల్లి మండలంలో కన్నాయపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా కన్నాయపల్లి గ్రామం మాడల్ విలేజ్ గా మారాబోతుందని తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ప్రత్యేక



ప్రేమతో కన్నాయపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఒక్క కొత్తపల్లి గ్రామంలోనే 44 ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. కన్నాయపల్లి గ్రామానికి కడియం శ్రీహరి తోనే నీళ్లు వచ్చాయని గుర్తు చేశారు. 15 రోజులలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మూడు నెలల్లో మహిళా భవనం మంజూరు ఇస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా వ్యక్తి ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్కకంచనపల్లి అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలోనే రూ. 800కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని తెలిపారు. రూ. 50లక్షల రూపాయలతో నిర్మంచిన సిసి రోడ్డును నేడు ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. రఘునాథపల్లి నుండి కంచనపల్లి రోడ్డు మరియు కంచనపల్లి నుండి రామన్నగూడెం





రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఘనపూర్ నుండి అశ్వరావుపల్లి ప్రధాన సిసి లైనింగ్ కు 148కోట్లు మంజూరు అయ్యాయని ఆ పనులు పూర్తి అయితే కంచనపల్లి రైతులకు రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది వరకు రెండు పంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, హౌసింగ్ పీడీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దాం

**● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**● శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే శంకర్ ఘన స్వాగతం**

**● 12వేల కోట్ల పెట్టుబడులు**

**● సుమారు 30వేల ఉద్యోగాలు**

**● ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి జపాన్ టూర్**

**హైదరాబాద్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**జపాన్లో వారం రోజుల పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బృందం కాసేపటి క్రితం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో భారీ స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా కలుసుకొని పూల బొకేతో స్వాగతం పలికారు. జపాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రానికి నూతన భవిష్యత్తును అందజేసే క్రమంలో నియోజకవర్గ ప్రజల తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే శంకర్ తదితరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.ఈనెల 15న హైదరాబాద్ నుంచి వెళ్లిన సీఎం రేవంత్రెడ్డి,



ఉన్నతాధికారులు, జపాన్?లో వివిధ నగరాల్లో ప్రముఖ సంస్థల అధిపతులతో భేటీ అయ్యారు. ఈ పర్యటనలో మొత్తం 12 వేల 62 కోట్ల రూపాయల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా తెలంగాణలో దాదాపు 30,500 ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.**తొలిరోజే కీలకం ...** వీటిలో హైదరాబాద్ ఫ్యూచర్సిటీలో 600 ఎకరాల్లో సుమారు వెయ్యి కోట్ల రూపాయల ప్రారంభ పెట్టుబడితో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసేందుకు మారుబెనీ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్తులో ఈ మొత్తం రూ.5,000 కోట్లకు చేరుకుందని అంచనా వేసింది. హైదరాబాద్లో రూ.10,500 కోట్లతో భారీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు జపాన్కు చెందిన ఎన్టీటీ డేటా, నెయిసా ముందుకొచ్చాయి. హైదరాబాద్ శివారులోని రుద్రారం వద్ద 562 కోట్ల రూపాయలతో మరో ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు జపాన్ కంపెనీ తోషిబా ముందుకొచ్చింది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను తోషిబా నిర్వహిస్తోంది. టోక్యోలోని సుమిద రివర్ ఫ్రంట్ను మంగళవారం సీఎం రేవంత్రెడ్డి బృందం పరిశీలించింది.**జపాన్లో తెలంగాణ యువతకు ఉద్యోగాలు :** జపాన్లో తెలంగాణ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పలు కంపెనీలతో ముఖ్యమంత్రి బృందం ఒప్పందాలు చేసుకుంది. టీఈఆర్ఎన్, రాజ్ గ్రూప్ ఏజెన్సీలతో రాష్ట్ర కార్మిక శాఖ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్... టామ్కామ్ ఒప్పందాలు జరిగాయి. హైదరాబాద్లో ఎకోటౌన్ అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర బృందం జపాన్లో పర్యావరణ హిత కిటాక్యూషు నగరాన్ని సందర్శించి.. ఈఎక్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, పీ9 ఎల్ఎల్సీ, నిప్పాన్ స్టీల్ ఇంజినీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమితా హెూల్డింగ్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. కిటాక్యూషు మాదిరిగా హైదరాబాద్ను శుభ్రమైన, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందాలు జరిగాయి.**చివరిరోజు హిరోషిమా పర్యటన ...** టోక్యోలోని సుమిద రివర్ ఫ్రంట్, కిటాక్యూషులోని మురాసాకి రివర్ ఫ్రంట్లను సీఎం బృందం సందర్శించింది. మూసీ పునరుజ్జీవనం కోసం అనుసరించాల్సిన విధానాలపై అధ్యయనం చేసింది. నిన్న హిరోషిమా నగరాన్ని సందర్శించి డిప్యూటీ గవర్నర్, అసెంబ్లీ స్పీకర్ను ముఖ్యమంత్రి బృందం కలిసింది. హిరోషిమా, తెలంగాణ మధ్య సంబంధాలపై వారు చర్చించారు. కాగా బుధవారం సాయంత్రం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేరుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో భారీ స్వాగతం ఏర్పాటు చేయడంతో జపాన్ పర్యటన విజయవంతమైంది.

# వేట మొదలైంది ఆపేదెవడు

**● కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులను చుట్టుముట్టిన భద్రత బలగాలు?**

**హైదరాబాద్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి భద్రతా దళాలు వేటను ముమ్మరం చేశాయి. దక్షిణ కాశ్మీర్లోని కుల్గాం జిల్లాలోని టాంగ్మార్గ్ ప్రాంతంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్కౌంటర్ జరుగుతుందని అధికారులు తెలిపారు. టాంగ్మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు నిర్దిష్ట సమాచారం అందడంతో భద్రతా దళాలు ఆ ప్రాం తాన్ని చుట్టుముట్టాయని ఒక అధికారి తెలిపారు. అనుమానిత ప్రదేశాన్ని భద్రతా దళాల చుట్టు ముట్టడంతో.. లోపల దాక్కున్న ఉగ్రవాదులు దళాలపై కాల్పులు జరిపారు. దీనికి ప్రతిగా ఎదురు కాల్పులు జరిగాయి. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నా యని అధికారులు చెబు తున్నారు. పహల్గామ్లో పర్యాటకుల బృందంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పౌరులను చంపి, అనేక మందిని గాయపరిచిన ఒక రోజు తర్వాత ఈ ఉగ్రవాద వ్యతిరేక



ఆపరేషన్ జరిగింది. దాడి వెనుక పాకిస్తాన్ ప్రమేయం బయటపడిందిపహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ ప్రమేయం స్పష్టంగా బయటపడింది. అమాయక పౌరులను కాల్చి చంపింది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే.. అంతేకాదు వాళ్లకు ఆదేశాలు కూడా పాకిస్తాన్ నుంచే వచ్చాయి.. హైబ్రిడ్ టెర్రరిస్టులతో పాకిస్తాన్ ఈ ఘాతుకానికి పాల్పడింది. లష్కర్ స్లీపర్సెల్ TRF పహల్గామ్లో నరమేథం సృష్టించింది. 2024లో ఆర్మీ క్యాంప్పై దాడి చేసిన ఉగ్ర వాదుల బ్యాచే పహల్గామ్ లో టూరిస్టులను ఊచకోత కోసింది. ఆ దాడి తరువాత సైలెంట్ ఉన్న ముష్కర మూక పహల్గామ్లో పంజా విసిరింది.హైబ్రిడ్ టెర్రర్ బ్యాచ్లో సభ్యులపై నిఘా వర్గాల దగ్గర కచ్చితమైన సమా చారం లేదు. టార్గెట్ను ఫినిష్ చేసిన తరువాత ఈ బ్యాచ్ చాలా కాలం సైలెంట్గా ఉంటుంది. టీమ్ సభ్యులు విడిపోయి మళ్లీ కలుస్తారు..ఉగ్రవాద కార్యకలాపాలకు దూరంగా ఉంటారు.. తరువాత పాకిస్తాన్ నుంచి ఆదేశాలు రాగానే మళ్లీ దాడులు మొదలుపెడు తారు.